కథానిక

గోదావరి పొంగింది!

ఏ సు

గడికి వచ్చి గడికి బ్రతికే బ్రతుకేమిటి, ఈ చావు బ్రతుకుల ఆయుస్సెంతుకో! రోజూ ఆవరించే సమస్యా- ఈ ప్రొద్దుపోయి రేపు ఎంత తొందరగా వస్తుందా అని! రేపు వస్తుంది, మళ్ళా రోజులాగే బతుకై పోతుంటుంది. నాది వైతరిణీ నదిలో కొట్టుకుపోయే జీవుల్లో ఒకటి, క్రిక్కిరిసిన కొంపల్లో నాదీ ఒక కొంపే పడమట కొండలా కనిపించే గట్టు. గట్టెక్కి చూస్తే కనిపించేదే గోదావరి తల్లి కలకలల సొంపు యుద్ధంలో పనిచేసి వచ్చిన తరువాత తెచ్చుకున్న నాలుగు రాళ్ళూ ఆరిపోయేయి, కుటుంబమంతా కూచుని తినేటప్పటికి మిలిటరీలో ఉన్నప్పుడే గుడిశపీకి కొంచెం పెద్దదిగా కొంప పోలికలో పెద్దగుడిశ కుదురుకోగేను. మా అయ్య అంటుకు వస్తేనంతో అభినందించేవాడు. మా తరతరాలనాటి దరిద్రంలో ఒక వెలుగుమనుని నా ప్రతిభకు చిహ్నంగా, కాదు మా పెద్ద భవంతిగా ఆ గుడిశ నాలుగ్గా లాలుంటుందనుకున్నాను; మనుషులేలా బ్రతికినా భుజాలెగరేసుకుని కొంచెం గర్వపడేవాణ్ని ఇల్లుచూచి కాని అది నిలబడితే కదా! అగ్గిదేవుడు బుగ్గిచేసి పోయేడు.

క్రిక్కిరిసిన పేటలో అగ్గెలా పుట్టిందీ తెలుసుందుకు చాలా కష్టం. ఎవరు కాస్తంత ఆదమరుపుగా ఉన్నా అగ్గి నెనుకు పేటంతా గుండం చేసిందన్నమాటే. నా కు తెలియకుండా మాయిల్లు రెండుసార్లు కాలింది నాకు తెలిసినంత వరకూ ప్రతి సంవత్సరం అగ్గిదేవుడు మా పేట తప్పకుండా చూచి పోతాడు. పేటంతా మయ్యో మెయ్యో మని అంగలార్చుతారు. గుడిశ కూర్చుకుంటేటప్పటికి నాలా కాలం పడుతుంది అంతకాలం చెట్టుక్రింద కష్టులే ఈ సంవత్సరం అగ్గిదేవుడి ప్రతాపం మరింత హెచ్చింది. ఊళ్ళు ఊళ్ళు వరకు నాకు ప్రీతిలేని వచ్చేసు, తన జేవని కాలు బయటగా! ప్రతి సంవత్సరం ఒకసారి వచ్చేవాడు, ఈ సంవత్సరం రెండుసార్లు వచ్చేడు. పేటంతట్లో ప్రతి సంవత్సరం తప్పించుకుంటూ వచ్చేవాళ్ళు మా ఇల్లు పడిపోవటం అంటల్లో పెట్టినట్లా ఇల్లు పడిపోయింది. మనుషులు మిగిలేరు కదవుళ!

కొంతకాలం ఆపక్కట్టుమీద పనిచేసి ఇప్పుడు వర్కుషాపులో పనిచేస్తున్నాను. క్రిందటి సంవత్సరం సీజనులో లక్ష్మి కూడా చేరుకు కరెసీ పనిలోకి వెళ్ళి పట్టి ఇంట్లో చక్కగా కుదిరింది. సీజను దాటిం తరువాత ఇంట్లో కడపడం కష్టమైంది. పెద్ద పిల్లలిద్దరూ పడికి పోతున్నారు తలోపులో ఇల్లు కాస్త కాలిపోయింది. గుడిశ నిలబెట్టుకునేందుకు నెలకట్టేది మునపటి లాంటి ఇల్లు మళ్ళీ మెయ్యలమాంటే "ఇంకాపయం అందరికీ ప్రతీపేదు కాలుతున్నాయి. మన ఇల్లు ఇంకా మూలనుండకనక ఈ ఏడే కాలింది కాలా కాలానికీ. ఇంకా అదృష్టవంతులు" అంది లక్ష్మి పేటమీద కేం అదృష్టవంతులం కదా అనుకున్నాను గుడిశ నిలబడ్డానికి, కుళ్ళకు చేసిన కసాయి అప్పులు పెత్తిన బందరాయిలా కూర్చున్నాయి

ఇంటికి రాగానే లక్ష్మి తూసడం పుగా మొదలేసింది "ఎదవప్పులూ, ఎదవ బంత అంతా నా మీదే" అంటూ ఏదో పనిచేసుకుంటూ గొణుక్కుంటుంది, నేనూ పర్లా పని చేసి ఇంటికి రాగానే "దేశము పనుకుంటే నేనన్నా తీరుద్దును అప్పులు" అని విసుక్కుంటుంది. లోపల నాకు చుర్రుమంది. నోరు మూయ్యమంటానును కిలకరిస్తున్నాడు భయంకరంగా, "ఎదు కుయ్యా" అని పలకరించేను. చాపమీద పడుకున్న నాబిళ్ళంతా తడిసిపోయింది బయట కేకలు వినిపిస్తున్నాయి. లక్ష్మి లేచింది. నేనూ లేచాను. కాస్సేపటి తరకు మాట పెట్టేను. అంతా నిశ్శబ్దంగా ఉంది. అలాగే పల్లగా ఉంది. గడి కళ్ళుమూసుకుపోయేయి. గట్టిగా అరిచేను; "సత్యం" అని. నీరు కళ్ళవైకి పాకుతుంటే. జనం బొంబుల కాలంలో పరుగు లెత్తి పట్టు బిక బిక లవుతున్నారు. బసవయ్య పట్టా కేకలు వినిపించేయి. బయటకి గొల్లుమని గోల పెడుతున్నారు. కరకరకాల గొంతులు భయంకరంగా వీచుతున్నాయి. బయటకి తేరి చూస్తే చీకట్లో గోదావరి నల్ల తాచులా పాకి పెద్ద దవుతూంది. పిల్లలంతా ఒక్కసారి గొల్లుమన్నారు. లక్ష్మి, అయ్య, గావు కేకలతో నాకు కాళ్ళొడలేదు. పిల్లల్ని ద్దర్నీ చెరోచంకనూ వేసుకొని అయ్యాను పట్టుకుని లక్ష్మిని ముందుగా నడివ మన్నాను. పేట తా గావుకు గావుకు మంటుంది. గోల గింగురు పెడుతుంది సత్యం కనిపించేడు. వాళ్ళమ్మను పట్టుకునడుస్తూ లక్ష్మిని కాస్త జాగ్రత్తగా పట్టుకోరా అంటూ రోడ్డువైపుకు పరుగెత్తేడు నీటిలో. అప్పుడే మొలళోతు దాటిపోయింది. పెద్దక్కు తింగి లక్ష్మి కేకపెట్టేడు. రోడ్డుమీద పడుతూ "అయ్యా లక్ష్మి" అని అడిగేను. ఏ మో అన్నాడు భయంగా నాముఖంలో చూస్తూ గట్టిగా ఎదిమాట్లు కేక పెట్టేను. జవాబు లేదు. సత్యం వాడి కెంగారులో లక్ష్మిని చూడలేదంటాడు. రోడ్డూ మూసేస్తుంది నీరు పాకి పోతుంది. కాళ్లు నీరసించి పోయేయి. సత్యానికి పిల్లల్ని అయ్యాను అప్పజెప్పి త్వరగా ఆవతలికి నడచి పొమ్మన్నాను.

నీటిలోతు కిట్లోకి తోసుకుంటూ వచ్చేను. అక్కడ గోలంతా తగ్గిపోయింది. చాలమట్టుకు అందరూ ప్రాణాలు అరచేతిపట్టుకు పారిపోతున్నారు. ఉక్కిరి బిక్కిరి అవుతున్న మనిషి తలకట్టు కనిపించింది. లక్ష్మీ... అని పైకెత్తేను లక్ష్మి కనిపించింది. ఆత్రంగా పికి లోతులో పైకెత్తి పట్టుకున్నాను వచ్చేదానిలా ఉన్న లక్ష్మిని కిటి తీసుకుంటూ రోడ్డువైపు ఈదేను. తెరం కొస్తున్న గోదావరికి దొరకకుండా లక్ష్మిని పరుగెత్తేను. గుండె నిబ్బర మయిం తరవాత పాపప్రజ్ఞకి మొచ్చి "హాపేదా" అని అడిగేను. లక్ష్మి నోటమూటకుటే ఉంది. చేయి పట్టుకుని గుండేను. మూగ లక్ష్మిముఖం పైకెత్తేను. లక్ష్మికి బిడ్డలేదు, ఆచిడ లక్ష్మికాదు. "లక్ష్మి" అని అరిచేను. సత్యం చెల్లెలు మా ఖం పట్టుకుని "మా అన్నయ్యేడంటూ" ఏడ్వడం మొదలు పెట్టింది. "సువ్వా...లక్ష్మి" అన్నాను అశ్చర్యంగా. కళ్లు తిరిగేయి. అంతా చీకటయింది. గట్టిగా అరిచేను లక్ష్మికోసం. పరుగెత్తేను. గోదావరి ఎగురయింది. కాళ్ళు కట్టేసినట్టయింది. కళ్ళల్లో చీకటి ఇండి పోయింది. వచ్చే ప్రవాహానికి ఎదురు దూకేను.

రచయితలకు మనవి

"విశాలాంధ్ర" ప్రకటనార్థం తమ రచనలను పంపేటపుడు పోస్టేజీకూడా పంపనిదే, ప్రకటింపబడని వ్యాసాలను రచయితలకు త్రిప్పి పంపలేం. కవితా కోసం గ్రంథాలప్రతులు రెండేసి పంపాలి

అప్పుకొక మాట

సుబ్బారెడ్డి

తెనుగుతల్లి వస్తోందట
తనబిడ్డలు వాడిజేరగ
సంకెళ్ళను త్రెంచేసుక
ఇట్టోబరు మొదటిరోజు
అవతరించ బోతుందట
నడిమింటికి రా సిగ్గయ్
పడమటింటి గుడారాల
క్షేమసమాచార మడిగి
కుశాస్తా పరామర్శ
ఏమమ్మా కన్నతల్లి!
ఎన్నాళ్ళకు దర్శనాలు!
నలుబదేండ్లు మోసుంతా
నడిపించిన వీరోచిత
పోరాటం త్యాగనీతి
సాధించెగ నీకు స్వేచ్ఛ
సతమతమై బక్కచిక్కి మేముంటిమి
ఏమమ్మా! ఒక్కసారి
ఎచ్చబెచుట నీ బిడ్డలు
ఏకీతిగ నున్నారో
తిరిగిచూచి వద్దాం పద!
అదుగో రాయలసీమ!
ఆకలి ఆకలి మంటల
తీరని చాకిరి బరువుల
చూవో బ్రతుకో వెలియరాని
సంసారం గడుపుతోంది!
లక్ష్మణమే సిద్ధేశ్వర
తుంగభద్ర గండికోట
ప్రాజెక్టులు కావాలని
పలవరించి సిలుస్తోంది!
ఇదిగో! యిటు ఉత్తరాన
మదిదలచిన దుఃఖమయము
గుండె వ్రయ్యలౌను నిజము
గోదావరి వరదల్లో
కొంపాగోడి సర్వస్వం
కోల్పోయిన సంతానం
ఇరవై ముప్పై లక్షలు
చెట్టుకొకరు పుట్టకొకరు
చెల్లాచెదరై అమ్మా
ఆదరింప రారమ్మని
అమితదుఃఖ భారంతో
కార్చిన ఆ కన్నీరే
తిరిగి ప్రవహించిందట!
నవయుగ నిర్మాణానికి
నాందీ ప్రస్తావనయని
తమ కోర్కెలు ఫలియించే
తరుణం వచ్చేసిందని
తమ లేమిని పారద్రోల
తరు సమయం వచ్చిందని
ఎవరెస్టెత్తాశలతో
వేచి వేచి చూస్తున్నారమ్మా!

ఉన్మానియాదవఖానా, మనిమ
సరోజినీ దేవి హాస్పిటల్
ఇతరడాక్టర్ల సంప్రదింపుల
కంటివరిక్ష. నెంబరును
కిష్టతులోనాల్గవపంతులకువ
పన్నెండు గంటలలోపల
తయ్యారు కాగలవు



మేనేజరు మోహమ్ లేకకార్ఖానా
డాక్టర్ యస్ ఎం లుఖ్మాన్‌గారు
కండ్లపరిక్షలోస్పెషలిస్టు
సుల్తాన్‌బజార్ హైదరాబాద్.
ఫోన్ నం ——→ 5277

విశాలాంధ్ర

పరదేశీయులను పారద్రోలిన ఆంధ్రుల స్వాతంత్ర్య పోరాటాలు

ప్రాచీన ఆంధ్ర చరిత్రలో కొన్ని సువర్ణ ఘట్టాలు

అతి ప్రాచీనమైన ఆంధ్రదేశ చరిత్ర రాష్ట్రసాధనతో సాగ దశను అందుకున్నది. ఇంతవరకును ఆంధ్ర భూమి అనేక దండయాత్రలను, సంఘర్షణలను తట్టుకొన్నది. తొలినుండి ఆంధ్రులు పరదేశీయుల నెదిరించి ఎలా దక్షిణాపథ స్వాతంత్ర్య రక్షణకు కారకులైనారో, ఒక ప్రత్యేక వినూత్న దృక్పథంతో ఈ వ్యాసంలో డాక్టర్ శ్రీ ఓరుగంటి రామచంద్రయ్యగారు తెలుపుతున్నారు. శ్రీ రామచంద్రయ్యగారు ఆంధ్ర విశ్వవిద్యాలయ చారిత్రక శాఖయందు పన్యాసకులు. 'విజయనగర సామ్రాజ్యము' గురించి వీరు కావించిన పరిశోధనలు ముఖ్యమైనవి. అనేక చారిత్రక వ్యాసములను రచియించినవారు. ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయ హాస్టలు సాహిత్య సంఘ అధ్వర్యాన జరిగిన 'గోష్ఠి'లో శ్రీ రామచంద్రయ్యగారు కావించిన ఉపన్యాసంలోని కొన్ని భాగాలను 'విశాలాంధ్ర' పాఠకుల జిజ్ఞాసకొరకు ఈ దిగువ ప్రకటిస్తున్నాము.

ఆంధ్రుల చరిత్ర కొన్ని వేల సంవత్సరములకు చెందినది. అవతరించనున్న నూతన రాష్ట్రం యేవిధంగా నడుచుకుంటే అభివృద్ధి చెందుతుందో తెలుసుకోవాలంటే చారిత్రక పాఠాలను మన్నించడం అవసరం.

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వమువారు రాష్ట్ర శ్రేయస్సు దేశ శ్రేయస్సునకు భిన్నమైనదని ఒక కారణము చూపి భాషారాష్ట్ర వాదము సరైనదని త్రోసివేయుచున్నారు. ఈ చారిత్ర తెలిసిన యెవ్వరును ఈ వాదమును అంగీకరించరు. భాషారాష్ట్ర సిద్ధాంతము దేశ శ్రేయస్సును భంగమని రుజువు పరచిన సంఘటనలు యే దేశ చరిత్రలోను చేటివరకు కానరావు సుమా 40 సం॥ నుండి రాష్ట్ర సాధనకొరకు పోరాడుచున్నాము. కాని మన పోరాటము యేనాడును దేశ స్వాతంత్ర్యమునకు భిన్నముగా జరుగలేదన్నది, విస్మరించరాదు. మన చరిత్ర వ్యక్తిగతంగా యేనాడును లేదు. మన చారిత్ర జాతి మొత్తంగా సమాజాభివృద్ధిని చాటుతుంది.

ఆంధ్రుల చరిత్ర అతి ప్రాచీనము బతికేయు బ్రాహ్మణ కాలమునుండి వచ్చుచున్నది. అశోకుని తరువాత తరువాత కళింగరాజ్య మే మయ్యెనో తెలియదు.

ఇకని తరువాత దక్షిణాపథమును రక్షించు బాధ్యతపూర్తిగ ఆంధ్రులపై పడెను. ఆంధ్రరాజు, పులోమాయి (రుద్రు) విదేశీ దండయాత్రికుని నర్మదకవతలనే నిలిపివేసి నునకు తెలియచున్నది యీతని జాతము నుండియే ఆ ప్రజలకు 'బాలోమా'లను పేరు వచ్చినది. పులోమాయి శకులను జయించి ఉత్తరమునకు రాజ్యమును స్థాపించెను. గౌతమీపుత్ర శాతకర్ణుడు 'శకయవన పల్లవ నిసూదనస్య'యుడు బిరుదము యుండెను. పుణతన కాలంలో ఆంధ్రులు పరదేశీయులను యే విధంగా యెదిరించి భారతదేశమును, ముఖ్యముగా దక్షిణాపథమును రక్షించినది శాతవాహనుల చరిత్ర రుజువుచేయుచున్నది.

కాకతీయుల స్వాతంత్ర్య పోరాటం

ఇక మధ్యయుగములకు వచ్చినచో 1296 వరకు మహమ్మదీయులు ఉత్తర హిందూస్థానమును జయించుటలో కృతకృత్యులయిరి (మహమ్మదీయులనగా విదేశీయులకు మాత్రమే వర్తించును ఆనాటి పాఠము ప్రకారము.) అల్లావుద్దీన్ కాలమునుండి దక్షిణాపథముపైకి విజృంభించిరి. ఆనాడు ఓరుగంటిని రాజధానిగా చేసుకొని విశాలాంధ్రను పరిపాలించుచున్న కాకతీయ ప్రతాపరుద్రుడు మహమ్మదీయులతో యేడు సార్లు ఘోర పోరాటములు జరిపెను తను పోరాటము జరుపుటయే గాక మహారాష్ట్రులకు కూడా మహమ్మదీయుల నెదిరించుటలో సహాయపడెను ఈ విధముగా తన రాజనీతిజ్ఞతను ప్రదర్శించెను.

కాపయనాయకుని దేశరక్షణ పాత్ర

కాని కాకతీయులు పతనమయిరి. తరువాత 72 మంది నాయకులలో నాయకుడుగా గుర్తింపబడిన నెల్లూరిమండల వాసి ముసునూరి కాపయనాయకుడు మహమ్మదీయులకు యెదురు నిలచి దేశాన్ని రక్షించాడు.

విజయనగరరాజుల పోరాటాలు

కాకతీయులు, నాయకులు గతించాక విజయనగర సామ్రాజ్య మేర్పడెను వీరు అతి చాకచక్యముగా పోరుసల్పిరి దక్షిణాపథంలో ఆనాడు అతి శక్తిమంతమైన మహమ్మదీయ రాజ్యములున్నవి. కాని ఆనాడు యావద్భారత దేశమునకును తలమానికమైన విజయనగర రాజ్యము ఆ మహమ్మదీయ సైన్యములను దక్షిణాపథమున నే నిలిపి యిటు దక్షిణ భారత సంస్కృతిని రక్షించెను. అటు వీరు వెళ్ళి ఢిల్లీ పాదుషాలతో కలిసి రాజపుత్రులపై యుద్ధము పట్టికి తెచ్చి ఉత్తర హిందూదేశ సంస్కృతిని నాశనం గావించుటకు వీలులేకుండ చేసెను. అట్లు పుత్తర హిందూదేశ రక్షణతో రాజపుత్రులకు యెనలేని సహాయము గావించిన కీర్తి ఆంధ్రులకే దక్కినది. కాని ఈనాడు వీరినే కేంద్ర ప్రభుత్వంవారు భాషా రాష్ట్రము అడుగుచు దేశసమైక్యతను, సౌభాగ్యమును భిన్నాభిన్నం చేస్తున్నారని వింటున్నాము!

'ఆంధ్రవరహం' మన చిహ్నం. విదేశీయుల బారినుండి భారత దేశమును రక్షించుటచేతనే మన కా చిహ్నము సృష్టించబడినది. కాని గౌరవమును ఆంధ్రులు ఎల్లప్పుడును నిలుపుదునే వేడు మరల మనం స్వతంత్రుల యుండి, బానిసత్వమునుండి భారత జాతిని విముక్తిచేసిన జాతి ఆంధ్ర జాతి.

ఆంగ్లేయుల రాకతో మనం కాని కల మయ్యాము. మన ఆంధ్ర జాతి, దేశం భిన్నాభిన్న మయినవి. మన చారిత్ర మనం మరచిపోయాము. కాని మయ్యాము మన బానిస బుద్ధి పోయి స్వేచ్ఛతా వాంఛ యెల్లదల విజృంభించుచున్నది. ఇది శుభసూచకము. మన కళ్యాణంతో పాటు దేశకళ్యాణం కూడా వ్యాప్తి చెందుతుంది. ఇది మన చరిత్ర క్లుప్తంగా. దీన్ని తెలుసుకొని ఆంధ్రులంతా మెలగాలి.

ఆంధ్రరాష్ట్ర అవతరణ సమయంలో

విశాలాంధ్ర

ప్రత్యేక సంచిక

స్వరాష్ట్ర సాధనకై ఆంధ్ర ప్రజలు సాగించిన ఉద్యమం, కావించిన త్యాగం, ప్రదర్శించిన పట్టుదల ఫలితమే ఆంధ్రరాష్ట్ర అవతరణ. కాగా ఆంధ్ర ప్రజల చరిత్రలో అక్టోబరు 1 వ తేదీ సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఒక శుభదినం. ఆనాడు ఆంధ్రులందరికీ ఒక పండుగ.

ఉజ్వల చరిత్రగల ఆంధ్రజాతి, సహజ సంపదలు గల ఆంధ్ర భూమి వివిధ ప్రజారంగాలలో, వైజ్ఞానిక సాంస్కృతిక మార్గాలలో పురోగమించింది; పురోగమిస్తున్నది. పురోగమించబోతున్నది! కేవలం రేపో విశాలాంధ్ర సాధనకై దీక్షాశంఖం ధరించబోతున్నది!!

ఈ దృష్ట్యా తెలుగువారు సాహిత్యంలో, కళలలో, రాజకీయ రంగంలో సాధించిన మహత్తర విజయాలు, ఆంధ్రజాతి మహిమాన్విత చరిత్ర, సమగ్రంగా తెలిపే బహుముఖ్యాంశాలతో, సుప్రసిద్ధ ఆంధ్రకవుల కథలతో, గేయాలతో, చిత్రకళల చిత్రాలతో "విశాలాంధ్ర" ప్రత్యేక సంచిక, రంగులతో అక్టోబరు 1 వ తేదీకి వెలువడనున్నది.

పాఠకులు ఏజంట్లవద్ద కాపీలను ముందే రిజర్వుచేసుకోవాలి.

"విశాలాంధ్ర",
విజయవాడ – 2.

నాటి సాటిలేనిమేటి అక్కన్న, మాదన్నల రాజకీయ నీతి

తెలంగాణ సాహిత్య, శిల్ప వైభవం

ఇక కొన్ని రోజులలో ఆంధ్ర రాష్ట్రి అవతరించనున్నతరి, యథారీతిని ఎవరి దృష్టికందినటుల వారు, ఆంధ్ర చరిత్రలోని సముజ్వల ఘట్టాలను, స్మరించడం సహజం. రాజకీయ చతురతలో పేరుగాంచిన అక్కన్న మాదన్నల ప్రతిభను గూర్చి విద్యాధికులు ఒంగోలు కళాశాల ప్రిన్సిపాల్, శ్రీ ప్రతాపగిరి రామమూర్తి గారి వ్యాసంలో నాటి పరిస్థితులను వివరిస్తూ ముచ్చటిస్తున్నారు.

నిర్జీవ వస్తువులకు సజీవత్వం కలిగించి, నేడు మైత్రి, తత్వోన్నతమైనదిగా, కాకతీయులు ఆంధ్ర కళా సంపోషకులు; ఓరంగల్లులోని వేయిస్తంభాల దేవాలయం వారి వైభవానికి సృష్టిస్థానం.

కుతుబ్ షాహీ నవాబులు లక్ష్యకులు

ప్రొఫెసర్ ప్రతాపగిరి రామమూర్తి

కొండ పూర్వమును పర్వతమును తేలు తెట్టె; కళిలపుటిగడ్డ; కప్పకాళకు డ్రోళ్ళ; గోల్కొండ మృత్తిందలేను. పిలలో మాట్రి మలచుకొని జీవియు లోనూ సంస్కృతిగానూ పెనవేసికొని వున్న గోల్కొండ రాష్ట్రి శోభను మరచింది. కుతుబ్‌షాహీ నవాబులు కళా సృష్టులు యమదూతలను అపహాసించు నిలిగి ట్టిన నిత్యమూ నిస్సహాయ సృష్టులను ప్రేరేపుతూ, పుత్సాహపాయ కళాకారులు; హృదిని కదిలిస్తూ, మదిని మెలిపెట్టిస్తూ, అనతికాలం వరకు అని మనగలవు.

తెలంగాణ శిల్ప విన్యాసాలు

పదునాల్గవ శతాబ్దిలోని తొలిదశలలో దక్షిణ భారతదేశ హిందూ రాజ్యాల దురంతాన్ని, ముస్లిం రాజ్య ప్రతిష్ఠాలను చూసింది. తత్ఫలితంగా, తెలంగాణ సీమకు కుతుబ్‌షాహీ వంశస్థులు నవాబులయ్యారు. ఆ సీమ శిల్ప సంపద ఘనమైనట్టిది; పూహాతీతి సుందరమైనట్టిది తరతరాల వారు శిలలను తులిచి, వర్ణాలను మాటాడజేసి, తమ కీర్తిని వాడిపోనిదిగా మార్చి నిలిగారు. కనుక, జీవిస్తున్న భూతి కాలావశేషాలు అక్షయంగా మణులుగా ప్రకాశిస్తూవుంటే, ఆ సీమ మణులు తాపిన కిరీటం పోలికన్నుంది. మానవుని భావన, అజంతా, ఎల్లోరా గుహాకుడ్య చిత్రాలను మించి యేమరగలదా? భావనకు అవే అవధులా! అటువంటివే, వెలిగొండికి యందును, ఇత్తెగియందు కల శిలాఖండాలు; దేవుళ్ళు మాత్రమే పూహించగలట్టివి, సాధించగలట్టివి. ఒరంగల్లు ద్వారము సాంచీ యందుగల దాని తోబుట్టువు, కాకతీయుల శిల్పకళకంటే భిన్నమయ్యాము మన బానిస బుద్ధి పోయి స్వేచ్ఛతా వాంఛ యెల్లదల విజృంభించుచున్నది. ఇది శుభసూచకము. మన కళ్యాణంతో పాటు దేశకళ్యాణం కూడా వ్యాప్తి చెందుతుంది. ఇది మన చరిత్ర క్లుప్తంగా. దీన్ని తెలుసుకొని ఆంధ్రులంతా మెలగాలి.

అవాగరికులుకారు. వారభాగ్య విధాత సుల్తాన్ కులీ కళా దృష్టి, తన దుర్గ నగరస్థ భవన నిర్మాణచరణమైనట్టిది. పార్శీ పద్య రచయితగా పేర్గన్నకన్న జమిషీద్‌మా - హైదరాబాద్ సంస్కృతిని మన్నించినాడు కనుకనే హిందువులతని ఎలిమానించారు. ఇబ్రహీంకుతుబ్‌షా పాలిత మహాప్రజా భావనా సంస్కృతిని పెంపొందించాడు. తాను తెలుగు విద్వాంసుడు; బహుళా తెలుగు కవి మహమ్మదీ అమీన్‌ఖానువంటి అతని సరదాలు కూడా తెలుగు సాహిత్యాన్ని పోషించుతాయి. అద్దంకి గంగాధరుని 'తపతీ సంవరణోపాఖ్యాన' కృతిపతి ఇబ్రాహీంషా! మరి అమీన్‌ఖాన్, భొన్నగంటి 'తెలుగువాడ్యుని పుత్రిక శశాంకయతి చరిత్రము'ను కొన్నాడు.

తెలంగాణాలో క్రొత్తకాంతులు

మహమ్మద్ అలీ హయాములో గోల్కొండ కవి, పండితులకు పుణ్యక్షేత్రమయింది. అష్టభాషా విదులైన అక్కాన విశ్వాసుల కెదురుగా కేవ కేదాంగ పురాణేతిహాస పారంగతులు అందరి నడుమ వారిగోష్ఠులలో మనసు తగిలిన వాడు. దేవ మదిరిన గుండె కూడ. ఆ సంస్కృతి శతపత్ర కమల వెన్నోచిన మృదువాసనా లహరులలో కరిగి, మెత్త పడతలసినదే తరచిచూడగల సాహసి. అతనికి వుద్గు బాలతోటే హైందవ సంస్కృతి యెడల గౌరవ భావం కలిగినదంటే, రాజమాత హైందవ వాంఛ వనిత కావడమే కారణమై వుంటుంది. ప్రభువు తెలుగు పద్యాలను తల్లియొడిట కంఠతా పెట్టగా ఏర్పడిన మమత తెలుగుమాతృభాషగా ఎన్నిక చేయడంలో ఫలించింది. తెలంగాణ క్రొత్త కాంతులతో తొలికిసలాడుతుండిన సూర్య సంధ్యాకాల మది. "ఉదయం కొరకు రాత్రి" అనుభవించే ఆరాటం కుల్తాను కూడ అనుభవించాడు. ఈ ఏదో 'క్రొత్త'కు ఆరాట పడడం అతని కావ్య సాధారణలక్షణం. ఇక సమయానికి పొన్నగంటి తెలగాన్యాను, సంస్కృత పదభూయిష్ఠ

(మిగతా రేపటి సంచికలో)

రామోదయం

టి. రామాంజనేయులు

అవతరించెను ఆంధ్రరాష్ట్రము
ప్రతిఫలించెను ప్రజాభీష్టము
ఓడిపోయె విరోధ తతి,
తెలుగోడ నీదే గెల్పురా.

నూరాడుకోట్ల తెలుంగు గళముల
మ్రోతలిడు విప్లవ నినాదము
వాడవాడల ప్రజ్వరిల్లిన
వాంఛ ఫలియింపన్.

కాటకాలకు గుడారానంను
ఆటవిక నాగరకతంచు
అల్లుపడిన సైంధవాళికి
అయె తగిన పరాభవం.

నలుబదేండ్లు తెలుగు బిడ్డలు
సలిపినట్టి స్వరాష్ట్ర సమరము
పడిన బాధలు, కార్చు కన్నీరోడ్చు రక్తపు ఫలమనన్.
ఎన్ని బలిదానాల ఫలితము
ఎన్ని బాధలు పడిన మూల్యము
ఒకటి, అక్టోబరు మహోదిన
మెంత విలువో కట్టగన్.

విశాలాంధ్రము ప్రాపించిన మహారాష్ట్రకు మార్గదర్శిగ
వ్యవస్థ కర్నాటకము, కేరళ
లాశాజ్యోతనగాన్.

ఆ వివాదపు హద్దులన్నిటి
నధిగమించి సువిశాలాంధ్రము
నిలుపుకొనగ మహోదయమ్మిది
తెలుగు దీప్తులు క్రాంతిడన్.